T-SAT
# టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

జూన్ 2026

Vol. VIII, Issue 29




## SPECIAL LIVES

### ACHIEVER'S VOICE











### CONTENT FOR COMPETITIVE EXAMS

**TG TET, NEET**


**RRB LOCO PILOT**

**GENERAL STUDIES**
















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
JUNE 2026
Vol. VIII, Issue 29
http:softnet.telangana.gov.in


## ఇ-మ్యాగజైన్



జీవ వైవిధ్యానికి మూల ధాతువులైన మొక్కలు, జంతువులు మన ఉమ్మడి ఆస్తి. అంతేకాదు, మన ఉనికికి బీమా వంటిది. పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలు, వేడిగాలులు, కార్చిచ్చులు, సముద్ర మట్టం పెరుగుదల, పర్యావరణ వ్యవస్థ క్షీణత, కరుగుతున్న హిమానీనదాలు జీవవైవిధ్యాన్ని నశింపజేస్తున్నాయి. అందుకే జన్యు నిధిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఆసరా ఇచ్చే సుసంపన్నమైన జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలో తప్పేముంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ సమస్యలు, సవాళ్ళ గురించి ప్రజలను చైతన్యపరిచే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి జూన్ 5వ తేదీని ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించింది. “ప్రకృతి స్ఫూర్తిగా వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం” అనే 2026 ఇతివృత్తం వాతావరణ సమస్యలను పరిష్కరించడంలో ప్రకృతి ఎలా సహాయపడగలదో తెలియజేస్తుంది. ప్రకృతితో మన సంబంధాన్ని వ్యవస్థాగత స్థాయిలో మౌలికంగా పునర్నిర్మించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఈ నేపథ్యంలో జీవ సంపద అంతరించిపోకుండా మన జీవన శైలిలో, నడవడికలో, మానవ తప్పిదాలను దృష్టిలో పెట్టుకొని క్షీణించిన పర్యావరణాన్ని పునరుజ్జీవింప చేయడం మన కర్తవ్యంగా భావిద్దాం. మనం తీసుకోబోయే నిర్ణయాల ద్వారా రాబోయే శతాబ్దాల పాటు మన భూగ్రహం ఆరోగ్యాన్ని తీర్చిదిద్దే అవకాశాన్ని మన చేతుల్లోకి తీసుకుందాం.


*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*



- ♦ఎచీవర్స్ వాయిస్: టీజీ ఈసెట్ 2026 ర్యాంకర్స్ మనోభావాలు
- ♦ కళల్లో అభిరుచి ఉంటేనే రాణించగలుగుతాం: రమణా రెడ్డి
- ♦ హోమియోపతి సహజసిద్ధమైన వైద్య విధానం: డా. జయశ్రీ రెడ్డి
- ♦ ఉపాధ్యాయ అర్హత పరీక్ష: టి-సాట్ శిక్షణా కార్యక్రమాలు
- ♦ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్: గైడెన్స్ క్లాసులు
- ♦ ఆర్ఆర్‌బీ లోకో పైలెట్ పరీక్షలు: టి-సాట్ అవగాహన పాఠాలు
- ♦ జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ డిజిటల్ కంటెంట్
- ♦ కరంట్ అఫైర్స్: ఏప్రిల్ 2026 అంతర్జాతీయ అంశాలు
- ♦ మెనోపాజ్: ప్రతీ మహిళ ఎదుర్కొనే నిశ్శబ్ద తుఫాన్
- ♦ టెక్నాలజీని పనిముట్టు సాధనంలా ఉపయోగించాలి: డా. మధుమిత
- ♦ టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


### ఎచీవర్స్ వాయిస్: టీజీ ఈసెట్ 2026 ర్యాంకర్స్ మనోభావాలు



తెలంగాణాలో జరిగిన ఈసెట్ 2026 పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఎచీవర్స్ వాయిస్ శీర్షికన టి-సాట్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనుస్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగంలో మొదటి ర్యాంకు సాధించిన పి. గురు సాయి గణేష్ తాను ర్యాంకు ఎలాగైన సాధించాలనే తపనతోనే పరీక్ష వ్రాసానని, మొదటి ర్యాంకు రావడం మాత్రం ఊహించలేదన్నారు. కెమికల్ ఇంజనీరింగ్ కు కోచింగ్ ఎక్కడా లభించదని, స్వంతంగానే చదువుకోవలన్నారు ఈసెట్ కెమికల్ ఇంజనీరింగులో ప్రథమ ర్యాంకు సాధించిన రూపాని నరేంద్ర. ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే కాదు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని కూడా మంచి ర్యాంకులు సాధించవచ్చని అన్నారు. సిరిసిల్లా రాకేష్ మాట్లాడుతూ తాను ఊహించనట్టుగానే కెమికల్ ఇంజనీరింగులో ఆరవ ర్యాంకు సాధించానన్నారు. విద్యార్థులందరూ పదవ తరగతి తరువాత ఏం చదవాలనే గందరగోళంలో ఉంటారని, తను మాత్రం తనకు ఇష్టమైన కెమికల్ ఇంజనీరింగ్ సబ్జెక్ట తీసుకున్నానని అన్నారు. ఏదైనా సాధించాలంటే మొబైల్స్, సోషల్ మీడియా వంటివి పక్కన

## TG TET

తెలంగాణ ప్రభుత్వం రెండవ విడతగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష కోసం నోటిఫికేషన్ విడుదలైన నాటినుంచే టి-సాట్ శిక్షణా కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. ...

Continued on page 02

## NEET

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ “నీట్” పోటీ పరీక్షను జూన్ 21వ తేదీన తిరిగి నిర్వహించనున్నారు. వైద్య విద్యలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చదవాలనుకుంటున్న...

Continued on page 04

## GENREAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఎలాంటి పోటీ పరీక్షలకైనా సిలబస్ ఆధారంగా అవగాహన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయడంలో టి-సాట్...

Continued on Page 06

## AROGYA MITHRA

ఒక సంవత్సరం పాటు రుతుక్రమం ఆగిపోతే దానిని మెనోపాజ్ దశగా పేర్కొంటామని గైనకాలజిస్ట్ డాక్టర్ నిఖిల సింగిరెడ్డి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో “మెనోపాజ్: ప్ర...

Continued on page 10

## RAITHUMITHRA

ఈ వారం టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో డా. ఎస్. మహేశ్వరమ్మ పాల్గొని వానాకాలం సాగుకు అనువైన చిరుధాన్యాలు అనే అంశం...

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

తీసుకున్నానని అన్నారు. ఏదైనా సాధించాలంటే మొబైల్స్, సోషల్ మీడియా వంటివి పక్కన పెట్టాలన్నారు.

## కళల్లో అభిరుచి ఉంటేనే రాణించగలుగుతాం: రమణా రెడ్డి



కళ సృజనాత్మకత మాత్రమే కాదు, అది ఒక సంస్కృతికి అద్దం పట్టే ఒక అద్భుతమైన భాష. రాయికి ప్రాణం పోసి, మట్టికి రూపమిచ్చి, భావాలకు శాశ్వత ఆకృతిని అందించే శిల్పకళ మన భారతీయ వారసత్వంలో ఒక అపురూపమైన సంపద. అటువంటి శిల్పకళను తన జీవిత ధ్యేయంగా మలచుకొని తన అద్భుత సృజనలతో తెలంగాణ కళా వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ప్రముఖ శిల్పకారులు ఎమ్.వి. రమణా రెడ్డి. ఎన్నో విశిష్ఠ పురస్కారాలు అందుకున్న రమణా రెడ్డి తో ఈ వారం స్ఫూర్తి కార్యక్రమం ప్రసారమైంది. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి కళలో అభిరుచి ఉంటేనే తాదాత్మ్యం చెందగలడని, దానిని ఎన్ని ఒడిదుడుకులకు లోనైనా తట్టుకుని నిలబడాలని అన్నారు. తాను 35 సంవత్సరాలుగా శిల్ప కళా వృత్తిలో ఉన్నానని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 80 దేశాలు తిరిగి వివిధ మ్యూజియమ్స్ సందర్శించానని, అక్కడున్న విభిన్న రీతులను నేర్చుకున్నానని పేర్కొన్నారు.

## హోమియోపతి సహజసిద్ధమైన వైద్య విధానం: డా. జయశ్రీ రెడ్డి

హోమియోపతి సహజసిద్ధమైన వైద్య విధానమని హోమియోపతి కన్సల్టెంట్ డాక్టర్ జయశ్రీ రెడ్డి అన్నారు. టి-సాట్ ప్రసారం చేసిన ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమంలో "అందరికీ హోమియోపతి అనే" అంశంపై డా. జయశ్రీ మాట్లాడుతూ హోమియోపతి మందులు వాడటం వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, తీసుకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. 17వ శతాబ్దంలో డా. శామ్యూల్ హానిమన్ చేసిన పరిశోధనల ఫలితంగా ప్రపంచానికి హోమియోపతి పరిచయమయిందని అన్నారు. భౌతికంగా ఉన్న ఒత్తిడికి విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఉపశమనం లభిస్తుందని, కాని మానసిక ఒత్తిడిని హోమియోపతి మందుల ద్వారా నయం చేయవచ్చని అన్నారు. ముఖ్యంగా హోమియోపతి వైద్యంలో మందులు ప్రకృతిలో దొరికే పదార్థాలతోటే తయారవుతాయని, మనిషికి బాహ్యంగా కనిపించే రోగ లక్షణాలకు గల మూల హేతువు పై పనిచేస్తాయని, రోగ కారణాలను దృష్టిలో పెట్టుకుని ఔషధం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.



## ఉపాధ్యాయ అర్హత పరీక్ష: టి-సాట్ శిక్షణా కార్యక్రమాలు




తెలంగాణ ప్రభుత్వం రెండవ విడతగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష కోసం నోటిఫికేషన్ విడుదలైన నాటినుంచే టి-సాట్ శిక్షణా కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు టెట్ పోటీ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టి-సాట్ నిపుణ, విద్య ఛానళ్లలో ప్రతీరోజు నాలుగు అర్ధగంట కార్యక్రమాలను ప్రసారం చేస్తూ కాబోయే ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరుగుతోంది. ఈ వారం ఇంగ్లీష్ పేపర్ II లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, సెంటెన్స్ ఇంప్రూవ్మెంట్, కరిక్యులమ్ అండ్ ప్లానింగ్, క్లాజెస్ వంటి పాఠాలు, మ్యాథ్స్ పేపర్ I&II లో అంకగణితం, కొలతలు, సెట్స్ మొదలైన పాఠాలను నిపుణులు బోధించారు. సైన్స్ పేపర్ II పాఠ్యాంశానికి సంబంధించిన ఎయిమ్స్, వాల్యూస్, సీసీఈ ఎవాల్యూయేషన్, సైన్స్ లాబొరెటరీ కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

| TG TET |
| --- |
| TG TET 2026 - PAPER - II \| English Pedagogy - Stress, Rhythm & Intonation \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Fractions \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Food Security - Aahara Bhadratha \| T-SAT |

"సంక్లిష్టమైన ప్రపంచం గురించి తెలిసింది చాలా స్వల్పం. ఇంకా తెలియని, అర్థం కాని విషయాలు ఎప్పటికీ ఉంటాయి" – డేవిడ్ అటెన్‌బరో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


# TG TET

| |
|---|
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : బోధన పద్ధతులు - భాషా స్వభావం \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| English Pedagogy - Evaluation in English Language Teaching \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Arithmetics \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Globe - Latitudes and Longitudes - Lithosphere \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Science : Globe - Definition, Nature, Methods And Science Laboratory\| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| English Pedagogy - Common Errors And Sentence Improvement \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Measurement \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Tribe Local Bodies Present Local Body System \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Science : Aims, Values, Ncf 2005, Scf 2011\| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| English Pedagogy - Curriculum & Planning \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Data Application \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Hydrosphere, Atmosphere \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Science : Academic Standards, Evalution - CCE \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| English Pedagogy - Clauses \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Number System \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Diversity in India Women Protection Acts \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Science : Science Laboratory and SAT \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Number System \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Sets (Part-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Sets (Part-2) \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social: Social sciences as on integrating area of study context and concerns |
| TG TET 2026 - PAPER-II \| Maths : Trigonometry (Part-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Trigonometry (Part-2) \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social Pedagogy : Aims & Objectives of Learning Social Sciences \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Mensuration \| T-SAT |



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్: గైడెన్స్ క్లాసులు




నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ "నీట్" పోటీ పరీక్షను జూన్ 21వ తేదీన తిరిగి నిర్వహించనున్నారు. వైద్య విద్యలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చదవాలనుకుంటున్న ఔత్సాహిక అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న ఈ పోటీ పరీక్షకు సిలబస్ ఆధారంగా టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ఈ వారం బోటనీ, కెమిస్ట్రీ పాఠ్యాంశాలను ప్రసారం చేసింది. వాటిల్లో బోటనీ సబ్జెక్టులో భాగంగా ప్లాంట్ సైకాలజీ, బయోమోలిక్యుల్స్, ద లివింగ్ వరల్డ్, ఎవల్యూషన్-ఓరిజన్ ఆఫ్ లైఫ్ పాఠాలను నిపుణులు బోధించారు. కెమిస్ట్రీ సబ్జెక్టులో ఎలక్ట్రో కెమిస్ట్రీ మూడవ భాగం, హైడ్రో కార్బన్స్ లో ఆరు ఎపిసోడ్లను పరీక్షల కోణంలో నిపుణులు విశదీకరించారు.

| NEET |
| --- |
| NEET - 2026 \| Botany - Transport in plants \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Electro Chemistry (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Botany - Plant Physiology (Plant Water Relations) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Electro Chemistry (Part-3) \| T-SAT |
| NEET - 2026 \| Botany - Biomolicules Carbohydrates Lipids \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Hydro Carbons (Part-1) \| T-SAT |
| NEET - 2026 \| Botany : Biomolecules - Amino Acids & Proteins \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Hydro Carbons (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Botany : The Living World (Part-1) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Hydro Carbons (Part-3) \| T-SAT |
| NEET - 2026 \| Botany : The Living World (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Hydro Carbons (Part-4) \| T-SAT |
| NEET - 2026 \| Zoology : Evolution Orgin Of Life (Part-1) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Hydro Carbons (Part-5) \| T-SAT |

## ఆర్ఆర్బీ లోకో పైలెట్ పరీక్షలు: టి-సాట్ అవగాహన పాఠాలు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయే అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తున్నట్టుగ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలియజేశారు. మ్యాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ అండ్ జనరల్ సైన్స్ కు సంబంధించిన సబ్జెక్టులలో సుమారు 300 గంటల కంటెంట్ రోజుకు రెండు గంటల చొప్పున ప్రసారం చేయనున్నట్టు సీఈవో తెలిపారు. టి-సాట్ విద్య ఛానల్ లో ఉదయం 6 నుండి 8 గంటల వరకు, నిపుణ ఛానల్ లో రాత్రి 9 నుండి 11 గంటల వరకు డిజిటల్ కంటెంట్ ప్రసారమవుతుంది. ఈ వారం మ్యాథమెటిక్స్ లో నంబర్ సిస్టమ్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో టైమ్ అండ్ వర్క్, టైమ్ అండ్ డిస్టెన్స్ పాఠ్యాంశాలు ప్రసారమయ్యాయి.

"పాఠశాలలో నేరుగా నేర్పించే జ్ఞానం కంటే స్వతఃసిద్ధమైన సామర్థ్యమే అభివృద్ధిని కాంక్షిస్తుంది" – ఆల్బర్ట్ ఐన్స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Time and Work (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Time and Work (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Time And Distance (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Time And Distance (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 5) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Simple Interest & Compound Interest (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Number System (సంఖ్యా వ్యవస్థ) (పార్ట్ - 6) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Simple Interest & Compound Interest (Part-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు జూన్ 01


- ప్రపంచ పాల దినోత్సవం
- అంతర్జాతీయ బాలల దినోత్సవం
- అంటరానితనం (నేరం) చట్టం అమల్లోకి వచ్చింది – 1955
- ఆరవ భారత రాష్ట్రపతి, నీలం సంజీవరెడ్డి మరణం – 1996
- సర్ ఎటి పన్నీర్‌సెల్వం జయంతి (భారతీయ న్యాయవాది, భూస్వామి, రాజకీయవేత్త) – 1888
- ఈస్టిండియా కంపెనీ రద్దు అమలులోకి వచ్చినది – 1874
- భారత్‌లో మొదటి డీలక్స్ రైలు (దక్కన్ క్వీన్) బొంబాయి - పూణేల మధ్య ప్రారంభించబడింది – 1930
- ఒలింపిక్ క్రీడలలో పతకం సాధించిన తొలి భారతీయ మహిళ కరణం మల్లీశ్వరి జననం – 1975
- సుప్రసిద్ధ భారతీయ సినీనటి నర్గిస్ దత్ జననం – 1929
- తెలుగు చిత్ర దర్శకుడు ఎస్.వి.కృష్ణారెడ్డి పుట్టినరోజు – 1961
- అంధ, బధిర అమెరికన్ రచయిత్రి, ఉద్యమకర్త హెలెన్ కెల్లర్ వర్ధంతి – 1968



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు జూన్ 02

- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు రోజు – 2014
- ఇటలీ గణతంత్ర దినోత్సవం – 1946
- ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జననం – 1889
- భారత దేశ ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు మరియు నిర్మాత రాజ్‌కపూర్ మరణం – 1988
- జంషెడ్ జె. ఇరానీ పుట్టినరోజు (భారత పారిశ్రామికవేత్త) – 1936
- భారత దేశ ప్రముఖ సినిమా దర్శకుడు మణిరత్నం జననం – 1956
- ఇటలీకి చెందిన మార్కోనీ రేడియో ను కనుగొన్నాడు – 1896
- భారత దేశ ప్రముఖ సినిమా దర్శకుడు గుణశేఖర జననం – 1964
- తెలుగు సినీ నేపథ్య గాయకుడు హేమచంద్ర పుట్టినరోజు – 1988




## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ డిజిటల్ కంటెంట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఎలాంటి పోటీ పరీక్షలకైనా సిలబస్ ఆధారంగా అవగాహన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయడంలో టి-సాట్ ముందుంటుందనేది నిర్వివాదాంశం. ఈ నేపథ్యంలో రూపొందించినవే జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటిగ్ ఎగ్జామ్స్ కార్యక్రమాలు. ప్రతీ రోజు రెండు గంటలు, నాలుగు అర్ధగంట నిడివి గల పాఠ్యాంశాలను ప్రసారం చేస్తూ ఔత్సాహిక అభ్యర్థులకు అవగాహన కల్పించబడుతున్నాయి. ఈ వారం తెలంగాణ జాగ్రఫీ, జనరల్ సైన్స్ లో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక వెలి, భారతదేశ ప్రాచీన చరిత్ర పాఠ్యాంశాలను నిపుణులు సమగ్రంగా విశదీకరించారు.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Social Exclusion - Communalism (మతతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic: Alligations (మిశ్రమములు) (P-1) \| General Studies for All \| T-SAT |

"తెలుసుకోకుండానే ఒక నిర్ధారణకు రావడం అజ్ఞానమే అవుతుంది" – ఆల్డస్ హక్స్లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Telangana Geography - తెలంగాణ పరిశ్రమలు మరియు సేవారంగం (పార్ట్ -2) \| General Studies for All CE |
| General Science - Science & Technology - Defence Sector (రక్షణ రంగం) (Part-1) \| GS for All CE |
| Social Exclusion - Regionalism (ప్రాంతీయతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History - Indus Valley Civilization (Part-1) \| General Studies for all Competitive Exams |
| General Science - Science & Technology - Defence Sector (రక్షణ రంగం) (Part-2) \| GS for All CE |
| Indian History - Indus Valley Civilization (Part-2) \| General Studies For All Competitive Exams |
| Telangana Geography - Telangana Tourism Sector (పర్యాటక రంగం) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - Terrorism (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Terrorism (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Geography - Transport (తెలంగాణ రవాణా వ్యవస్థ) (Part-1) \| General Studies for All CE \| TSAT |
| General Science - Science & Technology - Defence Sector (రక్షణ రంగం) (Part-3) \| GS for All CE |
| Telangana Geography - Transport (తెలంగాణ రవాణా వ్యవస్థ) (Part-2) \| General Studies for All CE |
| General Science - Science & Technology - Defence Sector (రక్షణ రంగం) (Part-4) \| GS for All CE |
| Social Exclusion - Drugs Abuse (మాదకద్రవ్యాలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History - Aryan Culture (ఆర్యుల సంస్కృతి) (Part-1) General Studies For All Competitive Exams |
| Indian History - Aryan Culture (ఆర్యుల సంస్కృతి)(Part-2) General Studies For All Competitive Exams |
| Telangana Geography - Telangana Population \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Defence Sector (రక్షణ రంగం) (Part-5) \| GS for All CE |
| Social Exclusion - Yuvatha Andolanalu \| General Studies for All Competitive Exams \| T-SAT |
| World Geography - Solar System (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-1) \| GS for All CE |
| General English - Introduction & Parts of Speech Nouns \| General Studies for all Competitive Exams |
| Indian History - Aryan Culture (ఆర్యుల సంస్కృతి)(Part-3) General Studies For All Competitive Exams |

"మనం తెలుసుకోవాలనుకుంటున్నది మరియు మనల్ని ఆకర్షించే విషయాన్నే ఇష్టపడతాం తప్ప మనకు తెలిసినది కాదు" – రవి రవీంద్ర

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు జూన్ 03

- లోక్‌సభ మొదటి మహిళా స్పీకర్‌గా మీరా కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు – 2009
- భారతీయ సంగీత దర్శకుడు ఇలయరాజా పుట్టినరోజు – 1943
- భజన్ లాల్ మరణం (హర్యానా మాజీ ముఖ్యమంత్రి) – 2011
- మహాకవి శంకర కురుప్ జన్మదినం (జ్ఞానపీఠ్ అవార్డు మొదటి విజేత) – 1901
- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి జన్మదినం – 1924
- టిఆర్ఎస్ పార్టీ నాయకుడు టి హరీష్ రావు పుట్టినరోజు – 1972
- ప్రపంచ సైకిల్ దినోత్సవం

### కరంట్ అఫైర్స్: ఏప్రిల్ 2026 అంతర్జాతీయ అంశాలు




నేటి ప్రపంచంలో వర్తమాన వ్యవహారాలు తెలుసుకోవడం ఎంతో అవసరం. పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న అభ్యర్థులకు మరీ ముఖ్యం. ఈ నేపథ్యంలో యువతను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ కరంట్ అఫైర్స్ శీర్షికన ముఖ్యమైన తేదీలు, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలు వంటి సమాచారాన్ని అందిస్తోంది. ఈ వారం ఏప్రిల్ 2026 మాసంలో జరిగిన అంతర్జాతీయ అంశాలను అందించడం జరిగింది. ఇందులో ప్రధానంగా ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ "ఒపెక్" సంస్థ పాలసీలు, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ పదవీకాలం ముగియనున్న తరుణంలో జరుగుతున్న తదుపరి సెక్రటరీ జనరల్ ఎలక్షన్ ప్రోసెస్ గురించి వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి అర్జెంటీనా దేశం ఎందుకు బయటకు వచ్చిందో తెలుసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 04

- ప్రముఖ తెలుగు కవి, ఆరుద్ర మరణం – 1998
- అమాయక పిల్లల బాధితుల కోసం అంతర్జాతీయ దినోత్సవం
- ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం జన్మదినం – 1946
- భారతీయ సేంద్రీయ రసాయన శాస్త్రవేత్త దర్శన్ రంగనాథన్ జన్మదినం – 1941
- భారతీయ సేంద్రీయ రసాయన శాస్త్రవేత్త దర్శన్ రంగనాథన్ మరణం – 2001
- భారత లోక్‌సభ సభాపతి గా సోమనాథ్ ఛటర్జీ పదవిని స్వీకరించాడు – 2004
- సాలార్‌జంగ్ మ్యూజియం ప్రధాన సేకరణ కర్త మీర్ యూసుఫ్ అలీఖాన్ (మూడవ సాలార్‌జంగ్) జననం – 1889

"జ్ఞానం లెక్కించబడుతుంది కానీ లోకజ్ఞానం లేదా ఇంగితజ్ఞానం అవసరం" – లౌఅన్నే జాన్సన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# ఔత్సాహిక అభ్యర్థులకు ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లో అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టులు
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్, ట్రాన్స్పోర్ట్ రోడ్స్ & బిల్డింగ్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఎలక్ట్రికల్) పోస్టులు
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్, ట్రాన్స్పోర్ట్ రోడ్స్ & బిల్డింగ్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(సివిల్) పోస్టులు
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్/గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టులు
- హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- బోద్ గయ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ లో నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులు
- సీఎస్ఐఆర్ – సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ అండ్ ఫ్యూయల్ రీసెర్చ్ లో టెక్నీషియన్(గ్రూప్-2) పోస్టులు
- నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజర్(టెక్నికల్) పోస్టులు
- నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ లో ఫీల్డ్ రిప్రజెంటేటివ్ పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ టెక్నీషియన్, ప్రాజెక్ట్ సపోర్ట్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ తదితర పోస్టులు
- ఏఏఐ కార్గో లాజిస్టిక్ అండ్ అలైడ్ సర్వీసెస్ కంపెనీ లిమిటెడ్ లో అసిస్టెంట్(సెక్యూరిటీ) పోస్టులు
- డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ లో సైంటిస్ట్ – సి, డి, ఈ పోస్టులు
- సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ సిద్దాలో కన్సల్టెంట్, రీసెర్చ్ అసోసియేట్, ప్రాజెక్ట్ సైంటిస్ట్, ఆఫీస్ అసిస్టెంట్ తదితర పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు జూన్ 05

- భారత సంఘ సంస్కర్త, కమ్యూనిస్టు పార్టీ సహ స్థాపకుడు రావి నారాయణరెడ్డి జననం – 1908
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- "ఆపరేషన్ బ్లూ స్టార్" వార్షికోత్సవం – 1984
- భారత రాజకీయ నాయకుడు మొహమ్మద్ ఇస్మాయిల్ జయంతి – 1896
- భారత ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు రమేశ్ కృష్ణన్ పుట్టినరోజు – 1961
- మొదటి వ్యక్తిగత కంప్యూటర్ "ఆపిల్ 2" అమ్మకమునకు విడుదల – 1977
- యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో జాతీయ డోనట్ డే (జూన్ మొదటి శుక్రవారం)

## మెనోపాజ్: ప్రతీ మహిళ ఎదుర్కొనే నిశ్శబ్ద తుఫాన్



ఒక సంవత్సరం పాటు రుతుక్రమం ఆగిపోతే దానిని మెనోపాజ్ దశగా పేర్కొంటామని గైనకాలజిస్ట్ డాక్టర్ నిఖిల సింగిరెడ్డి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "మెనోపాజ్: ప్రతి మహిళ ఎదుర్కొనే నిశ్శబ్ద తుఫాన్" అనే అంశంపై డా. నిఖిల వివరిస్తూ అకస్మాత్తుగా ఆగిపోవడం, క్రమం తప్పకుండా రుతుక్రమం వస్తూ, మెల్లమెల్లగా రక్తస్రావం తగ్గిపోవడం, క్రమరహితంగా వస్తూ ఒక్కసారిగా ఆగిపోవడం వంటి మూడు దశలను మెనోపాజ్ గా పరిగణిస్తామన్నారు. అయితే సుమారు 45 సంవత్సరాల వయసు నుండే మెనోపాజ్ ప్రారంభమవచ్చని అన్నారు. మెనోపాజ్ ప్రారంభదశ నుండే శరీరం అనేక మార్పులకు లోనవుతుందని, సమస్యలు మొదలవుతాయని అన్నారు. ముఖ్యంగా ఈస్ట్రోజన్ హార్మోన్లు తగ్గిపోతుంటే మెనోపాజ్ లక్షణాలు కనిపిస్తాయన్నారు. అందుకు ప్రతీ మహిళ తమ జీవనశైలిని మార్చుకోవడంతో పాటు బలమైన ఆహారం తీసుకోవాలని, పరిశ్రమ కూడా చేయాలని పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 06

- ప్రపంచ తెగులు దినోత్సవం
- భారత కమ్యూనిస్టు నేత చండ్ర రాజేశ్వరరావు జననం – 1914
- ఎం .జె  గోపాలన్ పుట్టినరోజు (క్రికెట్ మరియు హాకీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారుడు.) – 1909
- భారతీయ చిత్ర నిర్మాత రామనాయుడు పుట్టినరోజు – 1936
- స్వీడన్ జాతీయదినోత్సవం
- భారత సినీ నటుడు, రాజకీయ నాయకుడు సునీల్ దత్ పుట్టినరోజు – 1929
- మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ కి పట్టాభిషేకం జరిగిన రోజు – 1674

"అజ్ఞానం నిరక్షరాస్యతను సూచిస్తుంది" – టోబా బీటా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET




## టెక్నాలజీని పనిముట్టు సాధనంలా ఉపయోగించాలి: డా. మధుమిత

టెక్నాలజీని ఉపయోగించుకుంటూ మన విద్య, ఆరోగ్య, భావోద్వేగాలను ఒకే దారిలో తీసుకువెళ్ళాలంటే సమతుల్యం పాటించాలని, అది ఇంటి నుండే ప్రారంభమవాలని స్క్రీన్ టైమ్ ఎడ్యుకేటర్, డా. మధుమిత ఎరిఖిల్ అన్నారు. టి-సాట్ మనోమిత్ర కార్యక్రమంలో "స్క్రీన్ మత్తు... బాల్యం చిత్తు?" అనే అంశంపై మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఒక పనిముట్టు సాధనంలా వాడుకోవాలి తప్ప టెక్నాలజీకి మనం కట్టుబడిపోరాదని అన్నారు. అదే సాంకేతిక సంక్షేమమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఒక వ్యసనంగా మార్చడానికే రూపొందించబడింది. కాబట్టి వాటి మత్తులో పడిపోకుండా మనంతట మనం వాటిని ఎంతవరకు ఉపయోగించాలో తెలుసుకొని దానికి తగిన కఠిన నిర్ణయాలను తీసుకోవలన్నారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్త తీసుకోవలసిందని చెప్పారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 07

- భారతదేశపు రెండవ ఉపగ్రహం "భాస్కర -1" యుఎస్ఎస్ఆర్ లోని బేర్స్ లేక్ నుండి ప్రయోగించబడింది – 1979
- ప్రముఖ నాట్యాచార్యుడు నటరాజ రామకృష్ణ మరణం – 2011
- ఖ్వాజా అహ్మద్ అబ్బాస్ జన్మదినం (భారత చిత్ర దర్శకుడు) – 1914
- భారత మాజీ ఉప రాష్ట్రపతి బిడి జట్టి మరణం – 2002
- జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని లోటస్ చిహ్నంగా జాతీయ చలన చిత్రోత్సవంగా మార్చారు – 1975
- భారత టెన్నిస్ క్రీడాకారుడు మహేష్ భూపతి పుట్టినరోజు – 1974

## రైతుమిత్ర: వానాకాలం సాగుకు అనువైన చిరుధాన్యాలు



ఈ వారం టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో డా. ఎస్. మహేశ్వరమ్మ పాల్గొని వానాకాలం సాగుకు అనువైన చిరుధాన్యాలు అనే అంశంపై మాట్లాడుతూ చిరుధాన్యాలు అంటే ఏమిటో వివరించారు. అలాగే వీటి సాగు తగ్గడానికి గల కారణాలను తెలియజేశారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, చిరుధాన్యాల ప్రయోజనాలు, సాగు గురించి తెలిపారు. అలాగే ప్రధాన చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు వాటి రకాల గురించి తెలిపారు. చిరుధాన్యాలకు వచ్చే తెగుళ్లు, కీటక నివారణ చర్యలు, ఎరువులు, అంతర పంటలు, నీటి యాజమాన్య పద్ధతులపై తగిన జాగ్రత్తలను వివరించారు. నీటి వనరులను ఆధారం చేసుకొని పంటలకు అవసరమయ్యే రకాలను ఎంచుకొని వాటికి విత్తనోత్పత్తి చేయడం ద్వారా ఎక్కువ దిగుబడి పొందవచ్చునని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

"సంక్లిష్టమైన ప్రపంచం గురించి తెలిసింది చాలా స్వల్పం. ఇంకా తెలియని, అర్థం కాని విషయాలు ఎప్పటికీ ఉంటాయి" – డేవిడ్ అటెన్‌బరో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

జూన్ 08th Rythumithra

04:00PM – 05:00PM

జూన్ 11th MANO MITHRA

04:00PM – 05:00PM

జూన్ 12th Aarogya Mithra

04:00PM – 05:00PM



"పాఠశాలలో నేరుగా నేర్పించే జ్ఞానం కంటే స్వతఃసిద్ధమైన సామర్థ్యమే అభివృద్ధిని కాంక్షిస్తుంది" – ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
| --- | --- |
| జూన్ 09th Horticulture 04:00PM – 05:00PM<br><br>జూన్ 10th<br>Saagu Chattalu 04:00PM – 05:00PM<br><br>జూన్ 13th<br>Vyavasayam 04:00PM – 05:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు NEET 2026<br>06:00AM – 07:00AM 07:00AM – 08:00AM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>OSMANIA UNIVERSITY 08:30AM – 10:00AM<br><br>జూన్ 14th Spoorthy 11:00AM – 12:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM | జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>RAILWAY RECRUITMENT BOARD<br>06:00 AM to 07:00 AM 07:00 AM to 08:00 AM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>TG TET 2026<br>08:00 AM – 09:00 AM<br>09:00 AM – 10:00 AM<br><br>జూన్ 14th<br>AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br><br>జూన్ 14th<br>MANOMITHRA<br>12:00PM – 01:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>DR. BROAU<br>01:00PM – 02:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM |

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>TG TET 2026<br>07:00PM – 08:00PM 08:00PM – 09:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>RAILWAY RECRUITMENT BOARD<br>09:00 PM to 10:00 PM<br>10:00 PM to 11:00 PM | జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 06:00PM<br>08:00PM - 09:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>NEET 2026<br>06:00PM – 07:00PM<br>07:00PM – 08:00PM<br><br>జూన్ 08 నుంచి జూన్ 14 వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM<br><br>జూన్ 08th<br>Spoorthy<br>07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe — https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook — https://www.facebook.com/tsatnetwork
Follow us on X — https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

SRI BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT NETWORK, DEPARTMENT OF IT E&C, GOVERNMENT OF TELANGANA STATE


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET